రేపట్నుంచి జిల్లాలో కరువు బృందం పర్యటన

కొత్తచెరువు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 7, 8 తేదీల్లో కేంద్ర కరువు బృందం పర్యటించనుంది. 7న బెంగళూరు నుంచి రోడ్డుమార్గాన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయానికి కేంద్ర బృందం సభ్యులు చేరుకుంటారు. 8వ తేదీ ఉదయం సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకుంటారు. అనంతరం ముదిగుబ్బ మండలంలోని జొన్నలకొత్తపల్లిలో సాగుచేసిన కంది, వేరుశనగ పంటలను పరిశీలిస్తారు. రైతులతో మాట్లాడతారు. అనంతరం 11.30 గంటలకు తాడిమర్రి మండలానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 1.15 నుంచి 2 గంటల వరకు ఆర్‌ఎస్‌కేలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారు. మధ్యాహ్న భోజనం అనంతరం తిరిగి అనంతపురం క్షేత్ర సందర్శనకు బయల్దేరనున్నారు.


కార్యక్రమానికి హాజరైన జనం


ముగ్గుల పోటీలో పాల్గొన్న ముస్లిం మహిళలు


రంగవల్లులను పరిశీలిస్తున్న మహిళలు





1.పద్మావతికి మొదటి బహుమతి అందజేస్తున్న ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ బేవనహళ్లి ఆనంద్‌కుమార్ తదితరులు 2. లావణ్య, ద్వితీయ బహుమతి 3. శ్రీదేవి, తృతీయ బహుమతి

రంగవల్లుల జాతర



పురంలో సందడిగా ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

భారీగా తరలివచ్చిన మహిళలు, యువతులు.. రంగుల మయమైన ఎంజీఎం క్రీడా మైదానం

హిందూపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి) : ఇలపై ఇంద్ర ధనస్సు ఆవిష్కృతమైంది. స్థానిక ఎంజీఎం క్రీడామైదానంలో ఆదివారం రంగవల్లుల జాతర సాగింది. ముగ్గుల పోటీలకు మహిళలు, యువతులు పోటెత్తారు. వారి వెంట సహాయకులు, కుటుంబీకులతో క్రీడామైదానం కిక్కిరిసిపోయింది. ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహించిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్ట్నర్ క్రాఫ్ట్‌వారి పెర్‌ఫెక్ట్, ఫ్యాషన్‌పార్ట్నర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)కు విశేష స్పందన లభించింది. ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్‌కుమార్, మాలతి దంపతులు స్థానికంగా సహకారం అందించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 468మంది మహిళలు, యువతులు ఉత్సాహంగా మగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులతో అలరించారు. పట్టణానికి చెందిన సరస్వతి వెంకటేశ్, రాజేశ్వరి కుమార్, శ్రీలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గులను పరిశీలించి, విజేతలను నిర్ణయించారు.

బహుమతుల ప్రదానం

ముగ్గుల పోటీల విజేతలకు నగదు బహుమతులను అతిథులు అందజేశారు. పెనుకొండకు చెందిన టి. పద్మావతి మొదటి బహుమతిగా రూ.6వేలు, హిందూపురంలోని పేటవీధికి చెందిన కె. లావణ్య రెండో బహుమతిగా రూ.4వేలు, పెనుకొండకు చెందిన సి. శ్రీదేవి మూడో బహుమతిగా రూ.3వేలు నగదు బహుమతులు గెలుచుకున్నారు. పది మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సొలేషన్ బహుమతులు ఇచ్చారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భరత నాట్యం, కూచిపుడి, నృత్యప్రదర్శనలతో చిన్నారులు ఉర్రూతలూగించారు. నృత్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మొమెంటోలు అందించి, సత్కరించారు. ఈ సందర్భంగా సహస్ర.. 'ఆరాధ్య తాండవ గణపతి' పాటతో అలరించింది. ఎంజీఎం క్రీడా మైదానంలో చెరకు, అరటి మోసులు, మామిడాకుల తోరణాలు అలంకరించి, సంక్రాంతి లక్ష్మిని ఆహ్వానించే విధంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ గోపాల్‌నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి వెలుగు రామకృష్ణుడు, డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ నారాయణస్వామి నాయక్, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సురేష్, శ్రీసత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకరప్ప, హిందూపురం పీసీ ఇన్‌చార్జి బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, సీఐలు ఆంజనేయులు, రాజగోపాల్‌నాయుడు, ఎమ్మెల్యే పీఏ బాలాజీ, మునిసిపల్ మాజీ చైర్మన్ అనిల్, టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు, న్యాయవాది శివశంకర్, సీడీపీఓ శాంతి, మండల కన్వీనర్ అశ్వత్థనారాయణరెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణాచల్ రెడ్డి పాల్గొన్నారు.

చాలా సంతోషంగా ఉంది : పద్మావతి, మొదటి బహుమతి

ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీల్లో ఆరుసార్లు పాల్గొన్నా. ఇదివరకే ఓసారి మొదటి బహుమతి సాధించా. ప్రస్తుతం మళ్లీ మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. ముగ్గులు వేయడాన్ని సాధన చేస్తుంటా. ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ వారు కనమరుగవుతున్న కళను ప్రోత్సహించడం హర్షణీయం.

నిత్యం సాధన చేస్తుంటా: లావణ్య, ద్వితీయ బహుమతి

మా ఇంటి ముందు ముగ్గు వేద్దామంటే రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఇంటిలోనే సాధన చేస్తుంటా. మా పిల్లలకు కూడా ముగ్గులు వేయడం నేర్పిస్తుంటా. ద్వితీయ బహుమతి దక్కడం ఆనందంగా ఉంది. ప్రతిఒక్కరూ ముగ్గు వేయాలి. ముగ్గు వెనుక ఎన్నో ఆరోగ్య రహస్యాలు దాగివున్నాయి. ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటా.

తొమ్మిది సార్లు బహుమతులు సాధించా: శ్రీదేవి, తృతీయ బహుమతి

ఇప్పటి వరకు పలుమార్లు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నా. 9 సార్లు ద్వితీయ, త్రుతీయ బహుమతులు సాధించా. ఈసారి కూడా తృతీయ బహుమతి రావడం ఆనందంగా ఉంది. నిత్యం ముగ్గులు వేయడం సాధన చేస్తుంటా. ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని సృజనాత్మకత, పోటీతత్వం వెలుగులోకి వస్తాయి.

సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం

మన సంస్కృతి, సంప్రదాయాలను ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ వారు ముందుకు తీసుకెళ్లడం అభినందనీయం. రంగవల్లులు తెలుగు సంస్కృతికి ప్రతీక. తెలుగువారికి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి హిందూపురానికి ముందుగానే వచ్చినట్లు ఉంది. గతంలో ప్రతి ఇంటి ముందు ముగ్గులు వేసేవారు. మారిన కాలంతో అపార్టుమెంట్లు వచ్చి ముగ్గులు వేయడం మహిళలు మరిచిపోయారు. ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ వారు ఏటా ముగ్గులను గుర్తుచేస్తూ మన సంప్రదాయాలను వచ్చే తరాలకు అందిస్తున్నారు. ఈ పోటీలకు సహకారం అందించడం ఆనందంగా ఉంది.

- బేవనహళ్లి ఆనంద్‌కుమార్, ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్



ముగ్గులు వేస్తూ..

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ బేవనహళ్లి ఆనంద్‌కుమార్



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

అబ్బురపరచిన నృత్యం

ముగ్గు వేయడం ద్వారా ఎన్నో ఉపయోగాలు

మహిళలు ఇంటిముందు ముగ్గు వేయడం ద్వారా ఎన్నో ఉపయోగాలున్నాయి. గతంలో బియ్యపు పిండితో ముగ్గువేసేవారు. ఆ పిండిని పక్షులు, చీమలు తినేవి. ముగ్గు వేయడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. యోగా చేసినట్లే. అన్నింటికీ మించి తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండగను గుర్తుచేస్తూ ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం.



- శ్రీనివాసరావు, టీడీపీ కోఆర్డినేటర్, హిందూపురం నియోజకవర్గం


మహిళలతో నిండిన ఎంజీఎం క్రీడామైదానం

బోగస్‌లకు చెక్ పడేనా..?



- నేటి నుంచి పింఛన్ల పరిశీలన
- జిల్లాకు చేరిన వైద్యబృందాలు
- తొలిదశలో మంచంపట్టిన వారి పింఛన్ల వెరిఫికేషన్

పుట్టపర్తి, జనవరి5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. బోగస్ పింఛన్ల ఏరివేతకు శ్రీకారం చుట్టింది. దీంతో బోగస్ ధ్రువీకరణ పత్రాలతో పింఛన్ సొమ్ము కాజేస్తున్న వారిలో భయం పట్టుకుంది. జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి స్పెషలిస్టు వైద్యుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టనుంది. గత వైసీపీ పాలనలో బోగస్ సదరం ధ్రువీకరణ ప్రతాలను సమర్పించి, పింఛన్ సొమ్ము పెద్దఎత్తున కాజేశారు. కూటమి ప్రభుత్వం వాటిపై దృష్టిపెట్టింది. బోగస్ పింఛన్ల ఏరివేతే లక్ష్యంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనుంది.

వైద్యఆరోగ్యశాఖ సిఫార్సులతో..

జిల్లాలో 2,65,277 మందికి ప్రతినెలా సామాజిక పింఛన్ అందుతోంది. ఇందులో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ (డీఎంహెచ్‌వో) సిఫార్సు చేసిన దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన వారివి 1,715 ఉన్నాయి. వారికి కూటమి ప్రభుత్వం ప్రతినెలా రూ.15 వేలు పింఛన్ సొమ్ము అందజేస్తోంది. వీటిలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని, ఆ పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు బోగస్ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందుతున్నట్లు తెలుస్తోంది. 2022-23లో నల్లమాడలో సదరం క్యాంపులో ఆర్థో వైద్యుడు చేతివాటం ప్రదర్శించి, అంగట్లో సరుకులా సదరం పత్రాలు అనర్హులకు కట్టబెట్టిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ వైద్యుడిని అప్పట్లో సస్పెండ్ చేశారు. ఆ వైద్యుడు ఇచ్చిన సదరం ధ్రువీకరణ పత్రాలతో పింఛన్లు పొందుతున్న వారిపై అప్పట్లో ప్రత్యేక విచారణ చేపట్టారు. అనర్హులకు భారీగా ఇచ్చినట్లు తేలింది. ఇలా జిల్లాలో బోగస్ సదరం పత్రాలతో పింఛన్ పొందుతున్న వారి సంఖ్య భారీగా ఉందన్నది బహిరంగ రహస్యమే.

విచారణకు స్పెషలిస్టు వైద్యుల బృందాలు

చక్రాల కుర్చీలో, మంచానికే పరిమితమైన నడవలేని స్థితిలో పింఛన్ పొందుతున్న వారి సదరం పత్రాల పరిశీలనకు జిల్లాలో స్పెషలిస్టు వైద్యుల బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందంలో ముగ్గురు వైద్యులు, ఒకరు గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. ప్రత్యేక ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించనున్నారు. వారంలో మూడు రోజులు స్పెషలిస్టు వైద్యుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులతోపాటు అనర్హుల జాబితా తయారు చేస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి, మంచానికే పరిమితమైన వారిలో పక్షవాతం, నరాల బలహీనత ఉందని బోగస్ పత్రాలలో లబ్ధిపొందుతున్న వారిపై వేటు వేయాలని నిర్ణయించారు. గత వైసీపీ పాలనలో రూ.3వేలు దివ్యాంగ పింఛన్ అందుతుండేది. కూటమి ప్రభుత్వం దానిని రూ.6వేలకు పెంచింది. మంచానికే పరిమితమైన వారిలో వ్యాధిని బట్టీ రూ.3వేల నుంచి గత వైసీపీ ప్రభుత్వం రూ.6వేలకు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తోంది. గత వైసీపీ పాలనలో శారీకరంగా, మానసికంగా బాగున్నా వృద్ధులు, దివ్యాంగుల కోటాలో రెండు, మూడు పింఛన్లు పొందుతున్నారు. కొందరు బోగస్ దివ్యాంగ ధ్రువపత్రాలు పొందారు. వీరికి వైసీపీ నేతల ఒత్తిళ్లతో పింఛన్లు మంజూరు చేసినట్లు ఆరోపణలున్నాయి. అలాంటి వారిని గుర్తించేందుకు ప్రభుత్వం పరిశీలనకు ఆదేశించింది.

క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన

దీర్ఘకాలిక వ్యాధులతో పంచానికే పరిమితమైనట్లు వైద్య ఆరోగ్యశాఖ సిఫార్సులతో రూ.15వేలు పింఛన్ పొందుతున్న వారి ఇళ్లకు స్పెషలిస్టు వైద్యుల బృందాలు వెళ్లి, పరిశీలిస్తాయి. సదరం ధ్రువపత్రాలను పరిశీలిస్తాయి. అర్హులు, అనర్హులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. - నరసయ్య, పీడీ, డీఆర్‌డీఏ


బటన్ నొక్కి ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సోమణ్ణ


మంత్రి ఆవిష్కరించిన శిలాఫలకాలు

రైల్వేల అభివృద్ధికి పెద్దపీట

రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణ
పెనుకొండ రైల్వే ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన మంత్రి

పెనుకొండ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రైల్వేల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని రైల్వేశాఖ సహాయ మంత్రి సోమణ్ణ పేర్కొన్నారు. పట్టణంలో రూ.33.50కోట్లతో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్‌ను ఆదివారం మంత్రి ప్రారంభించారు. మంత్రి సోమణ్ణ ఉదయం ప్రత్యేక రైలులో పెనుకొండకు వచ్చారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత ఘన స్వాగతం పలికారు. అనంతరం రైల్వే గేటుపై నిర్మించిన ఫ్లైఓవర్‌ను మంత్రి సోమణ్ణ.. వేదికపై నుంచి బటన్ నొక్కి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. ఫ్లైఓవర్ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. పెనుకొండ స్టేషన్‌లో కుర్ల, బసవ, మరికొన్ని రైళ్లు నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు పెనుకొండలో ఆపాలి - బీకే పార్థసారథి, ఎంపీ

పెనుకొండ వద్ద కియ పరిశ్రమ ఏర్పాటవడంతో ట్రాఫిక్ పెరిగిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ధర్మవరం నుంచి హిందూపురం వరకు మచిలీపట్నం రైలును పొడిగించాలనీ, హౌరా, నర్సాపురం, కేఎస్‌ఆర్, బెంగళూరు, కుర్ల, బసవ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పెనుకొండ స్టేషన్‌లో ఆపేలా చూడాలని మంత్రిని కోరారు.

పెనుకొండ అవసరాలను గుర్తించాలి: సవిత, మంత్రి

పెనుకొండ కొండపై త్వరలో ఇస్కాన్ టెంపుల్ నిర్మిస్తామన్నారు. దీంతో పర్యాటకుల సందడి మరింత పెరుగుతుందన్నారు. దీనిని గుర్తించి, రైల్వే సేవలు అందించాలని కోరారు.

మహాసమాధిని దర్శించుకున్న మంత్రి

పుట్టపర్తి: రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణ ఆదివారం పట్టణంలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ప్రశాంతినిలయంలో మంత్రిని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ సత్కరించారు.

ప్రశాంతినిలయం రైల్వేస్టేషన్‌ను ఆధునికీకరించండి

పుట్టపర్తిరూరల్: సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరించాలనీ, కొత్తచెరువు-పెనుకొండ మార్గంలోని అండర్‌బ్రిడ్జిని ఫ్లైఓవర్‌గా మార్చాలని కేంద్ర మంత్రి సోమణ్ణను ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోరారు.

బజ్జీ అంటే బుజ్జీదే..!

వెరైటీ బజ్జీలతో ఆకట్టుకుంటున్న అవినాశ్.. సాయంత్రమైతే క్యూకడుతున్న కస్టమర్లు

కష్టపడే గుణానికి సృజనాత్మకతను జోడిస్తే ఎలా విజయం సాధించవచ్చో నిరూపిస్తున్నాడు గుంతకల్లుకు చెందిన ఓ యువకుడు. తన నిక్ నేంతో హోటల్‌ను ప్రారంభించిన ఈ యువకుడు అద్భుతమైన రుచితో వివిధ వెరైటీల్లో బజ్జీలను తయారు చేసి, కష్టమర్ల చేత లొట్టలు వేయిస్తున్నాడు. పట్టణంలోని ధర్మవరం గేటు వద్ద నివసిస్తున్న అవినాశ్ నిక్‌నేం బుజ్జి. ఆ నిక్ నేంతోనే స్థానికులందరికీ పరిచయం. దీంతో ఉపాధి కోసం తన నిక్‌నేమ్‌తోనే బజ్జీల దుకాణాన్ని ప్రారంభించాడు. పార్సిల్ మాత్రమే కాకుండా అక్కడే కూర్చొని తినడానికి హోటల్ మాదిరిగా టేబుళ్లు కూడా ఏర్పాటు చేశాడు. దీంతో సాయంత్రం అయ్యిందంటే చాలు బజ్జీల షాపు కిటకిటలాడుతూ కనిపిస్తుంది. కాస్త చలి వాతావరణం ఉంటే మరీను. ఎనిమిది మంది కుటుంబ సభ్యులకు పాటు మరో ఇద్దరికి పని కల్పించి, తాను కూడా ఉపాధి పొందుతున్నాడు.

-ఆంధ్రజ్యోతి, గుంతకల్లు



రకరకాల బజ్జీలను తయారుచేసి అమ్ముతున్న అవినాశ్, కుటుంబ సభ్యులు

14 రకాల వెరైటీలు



తన దుకాణంలో 14 రకాల బజ్జీలు తయారు చేస్తున్నట్లు అవినాశ్ పేర్కొన్నాడు. సాధారణంగా బజ్జీల షాపుల్లో కనిపించే మిర్చి బజ్జీ, కట్ మిర్చి, ఆలు బోండా, అలసంద వడ, వంకాయ బోండా, మైసూరు బోండా, మసాలా వడతోపాటు బ్రెడ్ బజ్జీ, ఆపరేషన్ బజ్జీ, కట్లెట్ (వెజ్), స్వీట్ కార్న్ కట్‌లెట్, పాలక్ చాట్, ఆలు ట్విస్టర్, టమోటా బజ్జీ, స్ప్రింగ్ ఆనియన్ బజ్జీలను తయారు చేస్తాడు. రుచి చాలా బాగా ఉండటంతో బజ్జీల కోసం కష్టమర్లు ఎగబడుతుంటారు. అయితే బ్రెడ్ ముక్కలతో తయారుచేసే బజ్జీలు మాత్రం అత్యంత ప్రజాదరణ పొందాయి. ప్రతి రోజూ కనీసం 10 రకాల వెరైటీలు ఇక్కడ తయారు చేస్తారు. మిగతా నాలుగింటిలో రోజూ ఏదో ఒక రకం బజ్జీని వీక్ స్పెషల్‌గా తయారుచేస్తూ ఆహారప్రియుల మనసు చూరగొంటున్నారు. కొత్తరకం బజ్జీలను తయారు చేసినప్పుడల్లా తన ఇన్‌స్టాగ్రాం చానల్ ద్వారా ప్రచారం చేస్తూ స్థానికులను ఆకట్టుకుని, రప్పిస్తున్నాడు.

స్ఫూర్తిగా నిలుస్తున్న గుంతకల్లు యువకుడు



బుజ్జీ బజ్జీల షాపు

బిజీ హోటళ్లను చూసి స్ఫూర్తి పొందా

హైదరాబాదులోనూ, యూట్యూబ్‌లోనూ రద్దీగా ఉన్న బజ్జీల షాపులను చూసి స్ఫూర్తి పొందా. బళ్లారిలో ఉన్న మా మామ (భార్య తండ్రి) వంట మాస్టారు. ఆయన వద్దకు వెళ్లి వెరైటీ బజ్జీలను తయారు చేయడం నేర్చుకున్నా. 8 ఏళ్లు టిఫిన్ సెంటర్ నిర్వహించా. నాలుగేళ్ల కిందట 14 రకాల బజ్జీలను తయారుచేసి సాయంత్రం నుంచి అమ్మడం మొదలు పెట్టా. నేను వేస్తున్న బజ్జీలు జనానికి ఎంతో నచ్చాయి. రోజుకు బజ్జీల ద్వారానే దాదాపు రూ. 7 వేలదాకా వ్యాపారం అవుతోంది. కస్టమర్ల నమ్మకాన్ని నిలుపుకోవడానికి ఎక్కడ కొత్తరకం బజ్జీలను చూసినా, వెంటనే వాటిని నేర్చుకుని తయారు చేస్తున్నా.

- అవినాశ్, బజ్జీ సెంటర్ నిర్వాహకుడు, గుంతకల్లు



మధ్యాహ్న భోజనంలో మార్పులు

పరిగణనలోకి ఎస్ఎంసీ సూచనలు

ఏజెన్సీలకు బకాయిలు చెల్లించేలా ఏర్పాట్లు

ధర్మవరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం మెనూలో మార్పులు తీసుకురానున్నట్లు సమాచారం. ఇవి సంక్రాంతి తరువాత అమలుల్లోకి రానున్నట్లు విద్యాశాఖ వర్గాలు పేర్కొన్నాయి. విద్యార్థులకు పౌష్టిక విలువలతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా భారీ మార్పులు చేయబోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పథకాన్ని అస్తవ్యస్తంగా కొనసాగించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)ల సూచనలు, తల్లిదండ్రుల అభిప్రాయాలు తీసుకుని మెనూలో మార్పులకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలు 2097 ఉండగా.. ఇందులో 1వతరగతి నుంచి 10వతరగతి వరకు చదివే విద్యార్థులు 2లక్షల 47వేల మంది ఉన్నారు. ఇందులో 20 నుంచి 35 శాతం వరకు విద్యార్థులు వివిధ కారణాలతో మధ్యాహ్న భోజనం చేయడంలేదని తెలుస్తోంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. అనేక సార్లు గత ప్రభుత్వం దృష్టికి విద్యాశాఖ నివేదికల రూపంలో అందించినా ఫలితం లేకుండాపోయింది.

మెనూలో మార్పులు ఇలా..

- ప్రభుత్వ జడ్పీ, ఎయిడెడ్, మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే బడ్జెట్ ముందుగా పెంచాలి. భోజనం కోసం ఫోర్టిఫైడ్ అంటూ లావుగా ఉన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. వాటి స్థానంలో సన్న బియ్యం ఇవ్వాలన్న పాఠశాలల విజ్ఞప్తులను పరిశీలిస్తున్నారు.
- రోజువారీ మెనూలో అందించే చింతపండు పులిహోర బదులు లెమన్ రైస్ అడుగుతున్నారు. ఉదయం ఇచ్చే రాగిజావాలో నాణ్యత ఉండటంలేదు, దానికి ప్రత్యామ్నాయంగా రాగితో చేసిన చిక్కీలు, లడ్డూలు ఇవ్వాలని లేదా పాలు ఇవ్వాలనే ప్రతిపాదన ఉంది.
- విద్యార్థుల రోజువారీ మెనూలో ఒక రోజు ఇచ్చే పొంగలిని సరిగా తినడంలేదు. దీనిలో కూడా మార్పులు చేయాలి.
- అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసే మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లు ఇవ్వడంలేదు. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి కోడిగుడ్లు కూడా సరఫరా చేయాలని భావిస్తున్నారు.
- ప్రతి శనివారం అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే మధ్యాహ్న భోజన పథకంలో స్వీట్‌ను పిల్లలు సరిగా తినటంలేదు. దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆలోచిస్తున్నారు.
- వంట ఏజెన్సీలకు బకాయిలు సకాలంలో చెల్లించడంలేదు. అప్పులు చేయాల్సి వస్తోందని, ఏ నెలకు ఆ నెల సకాలంలో బిల్లులు ఇస్తే అప్పులు బాధ తప్పుతుందని విజ్ఞప్తులు ఉన్నాయి. వంటచేసే ఏజెన్సీలకు చెల్లించే చార్జీలు పెంచేలా ప్రభుత్వానికి నివేదించాలని పాఠశాలలు చేసిన విజ్ఞప్తులు పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నారు. ఆయా మార్పులతో సంక్రాంతి తరువాత నూతన మెనూ అమలు చేస్తారని తెలుస్తోంది.



మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులు (ఫైల్)



ఎంపీఈఓల నూతన కార్యవర్గ సభ్యులు

ఎంపీఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రెడ్డిప్రసాద్

అనంతపురం అర్బన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ ఎంపీఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రెడ్డిప్రసాద్ ఎంపికయ్యారు. నగర శివారులోని పీవీకేకే కళాశాలలో ఆదివారం ఆ సంఘం జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీఈఓలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సంఘం తరఫున సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేలా తీర్మానం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎంపీఈఓల సంఘం గౌరవ అధ్యక్షుడిగా నాగరాజు, సలహాదారుడిగా భాస్కర్ నాయక్‌ను ఎంపిక చేశారు. అలాగే సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా భాగ్య లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మోహన్‌నాయక్, అదనపు ప్రధాన కార్యదర్శిగా రాజ్యలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా శివకుమార్, లక్ష్మీనారాయణ, ముత్యాలు, కోశాధికారిగా తిరుపతి, అదనపు కోశాధికారిగా నాగరాజు, ఈసీ మెంబర్లుగా పలువురిని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గానికి పలువురు ఎంపీఈఓలు శుభాకాంక్షలు తెలిపారు.

బాలవికాస్ విద్యతో బంగారు భవిష్యత్తు

పుట్టపర్తి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): బాలవికాస్ విద్యతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని వక్తలు పేర్కొన్నారు. బాలవికాస్ పూర్వ విద్యార్థుల సదస్సు రెండోరోజు ఆదివారం కూడా కొనసాగింది. స్థానిక ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో కార్యక్రమం నిర్వహించారు. మొదట విద్యార్థులు ర్యాలీగా సాయికుల్వంత్ సభామండపానికి చేరుకున్నారు. వేదపఠనంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సత్యసాయి బాబా ప్రవేశపెట్టిన బాలవికాస్ విద్యతో లక్షలమంది విద్యార్థులు బాల్యంలోనే ఆధ్యాత్మికత, విలువలు, భారతీయ సంస్కృతి అలవడుతాయన్నారు. అనంతరం బాలవికాస్ గురువులను సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్, గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి సత్కరించారు. అనంతరం బాలవికాస్ విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు. సదస్సులో దాదాపు 2500 మంది పూర్వ, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.





నృత్యం చేస్తున్న విద్యార్థులు

మోగిన శంఖం








కదంతొక్కిన హైందవ సోదరులు.. కాషాయమయమైన కేసరపల్లి

భారతీయ సంస్కృతీ, సంప్రదాయం, సనాతన ధర్మం, ఆధ్యాత్మికతను భవిష్యత్ తరాలకు చాటిచెప్పే ఉద్దేశంతో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని గన్నవరం మండలం కేసరపల్లిలో ఆదివారం హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి హిందువులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దేశవ్యాప్తంగా కీర్తి గడించిన ఎందరో హైందవ నేతలు తమ ప్రసంగాల్లో హిందూధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి హైందవ సోదరులు ర్యాలీలుగా తరలివచ్చారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

సభా ప్రాంగణానికి వెళ్తున్న హిందువులు







సభలో ప్రసంగిస్తున్న గణపతి సచ్చిదానంద స్వామి, గోవింద్ దేవ్ గిరిజి మహరాజ్, స్వామి కమలానంద, స్వామి వరదానంద

హిందూ సోదరులతో కిక్కిరిసిన కేసరపల్లిలోని సభా ప్రాంగణం



విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

అనంతపురంరూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలపై ఈనెల 7 నుంచి ఏపీఎస్పీడీసీఎల్ హైబ్రిడ్ పద్ధతిలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్ఈ సంపత్‌కుమార్ తెలిపారు. ఆమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్తు పంపిణీ సంస్థల్లో 2025-26ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక అవశ్యకత, ధరలు, వీలింగ్ ధరలు, విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామన్నారు. ఈనెల 7, 8 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విజయవాడలో వ్యక్తిగత హాజరు, రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనవచ్చునన్నారు. అదేవిధంగా 10న కర్నూలులో వ్యక్తిగత హాజరు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ అభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు. అనంతపురం సర్కిల్ ఆఫీస్‌లో అనంతపురం టౌన్ డివిజన్, కళ్యాణదుర్గం డివిజన్ ఆఫీసు కళ్యాణదుర్గం ఆపరేషన్ పరిధిలోని వినియోగదారులకు, గుత్తి డివిజన్ ఆఫీసులో గుత్తి ఆపరేషన్ పరిధిలోని వినియోగదారులు పాల్గొనేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇందులో పాల్గొనే వారు ముందుగా పేర్లు నమోదు చేసుకుని అభ్యంతరాలు, అభిప్రాయాలను తెలపాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వెబ్‌లింగ్ ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించవచ్చన్నారు. ఏఈఈ ఆఫీసులు, డీఈఈ, ఈఈ, సర్కిల్ ఆఫీసులో పేర్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

తెగుళ్ల ఉధృతి

శెట్టూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పంటలకు సోకుతున్న తెగుళ్లు అన్నదాతకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మండల వ్యాప్తంగా రబీ సీజన్‌లో వందల ఎకరాల్లో రైతులు వేరుశనగ, మొక్కజొన్న, టమోటా తదితర పంటలు సాగు చేశారు. అయితే ఈ ఏడాది భారీగా పొగమంచు ఉండటంతో పంటలకు చీడపీడల ఉధృతి బాగా పెరిగింది. తెగుళ్ల నివారణకు పదేపదే ఎన్ని పురుగు మందులు పిచికారీ చేసినా ఉపయోగం లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలతో సతమతమవుతున్న అన్నదాతకు సలహాలు ఇచ్చే వ్యవసాయాధికారులు కరువయ్యారు. దీంతో ఎరువుల దుకాణాల వద్దకు వెళ్లి వారికి తెగులు సోకిన పంటను చూపించి, ఇచ్చిన మందులు తెచ్చుకుని పిచికారీ చేస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి సకాలంలో అన్నదాతలకు సలహాలు, సూచనలు ఇచ్చేలా వ్యవసాయ సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.




మచ్చ తెగులు సోకిన వేరుశనగ మొక్కలు

8న జిల్లాలో కరువు బృందం పర్యటన



అనంతపురం అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జరిగిన పంటనష్టంపై అధ్యయం కోసం కేంద్ర కరువు బృందం ఈనెల 8న జిల్లాలో పర్యటించనుంది. ఈ మేరకు జిల్లాలో పర్యటన షెడ్యూల్‌ను ఆదివారం ఖరారు చేశారు. ఈనెల 8న మధ్యాహ్నం 2 గంటలకు శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2.30 గంటలకు అనంతపురం రూరల్ మండలం మన్నీలకు కరువు బృందం సభ్యులు చేరుకుంటారు. ఆ గ్రామంలో గతేడాది ఖరీఫ్‌లో సాగు చేసిన ఆముదం పంటను పరిశీలించి, స్థానిక రైతులతో మాట్లాడతారు. అక్కడి నుంచి రాప్తాడు మండలానికి చేరుకొని, ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించి, స్థానిక రైతులతో మాట్లాడతారు. అక్కడి నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గాన బయల్దేరి వెళ్తారు.

టమోటా కిలో రూ.10



అనంతపురం రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ. 10తో అమ్ముడు పోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు ఆదివారం 1050 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ. 8, కనిష్ఠ ధర రూ. 6 పలికినట్లు ఆయన తెలిపారు.

చిరుత దాడిలో రెండు ఆవుదూడల మృతి

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కన్నేపల్లి రోడ్డు సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ తోటలో శనివారం అర్ధరాత్రి ఆవుదూడలపై ఓ చిరుత దాడి చేసినట్లు రైతు రాజన్న తెలిపారు. దీంతో రెండు దూడలు మృతి చెందాయన్నారు. తరచుగా పంట పొలాల్లో చిరుతలు సంచరిస్తూ దూడలు, మేకలపై దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖాధికారులు స్పందించి చిరుతలను బంధించాలని కోరారు. సంఘటనా స్థలాన్ని అటవీశాఖాధికారులు పరిశీలించారు. రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఆవుదూడ కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు

కూలీల కొరత

- ఇబ్బందుల్లో అన్నదాత
- కొరతతో పెరిగిన కూలి రేట్లు
- రైతుల జేబులకు చిల్లు
- తడిసి మోపెడవుతున్న పెట్టుబడులు
- పంటసాగు చేయాలంటేనే జంకుతున్న రైతు
- ఉపాధి, వ్యవసాయం అనుసంధానం కోసం ఎదురుచూపులు



లింగారెడ్డిపల్లి వద్ద వరి నాట్లు వేస్తున్న కూలీలు

గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం.. రైతు పథకాలను రద్దు చేయడం.. అప్పుల పాలైన రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడంతో ఆ రంగం కుంటుపడింది. దానిమీదే ఆధారపడి జీవించే అనేక మంది వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస వెళ్లారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చెరువులను నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అంతేకుండా రైతు సంక్షేమ పథకాలను మళ్లీ ప్రారంభించింది. దీంతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. అయితే వ్యవసాయ కూలీలు లేకపోవడంతో.. ఉన్న కూలీలు రెట్లు భారీగా పెంచడంతో రైతులు అయోమయంలో పడ్డారు.

కొత్తచెరువు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో కూలీల పాత్ర చాలా కీలకం. విత్తనాలను శుద్ధి చేసే సమయం నుంచి... పంట కోత కోసే వరకూ వీరి అవసరం రైతులకు చాలా ఉంటుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండాయి. కాలువల ద్వారా సాగు నీరు పారుతోంది. అనేక చెరువులను నింపేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రబీలో వరినాట్లు మొదలయ్యాయి. అయితే గతంలో చాలా మంది వ్యవసాయ కూలీలు వలస వెళ్లడంతో.. కూలీల కొరత రైతులను వేధిస్తోంది. దీంతో ఉన్న కొద్ది మంది కూలీలు కూలిరేట్లు అమాంతం పెంచేశారు. అయినా కూలీల కొరత ఉండటంతో పొరుగు ప్రాంతాల నుంచి కూలీలను బాడుగ వాహనాల్లో రప్పించుకుంటున్నారు. ఒక పక్క పంట సాగుకు ఆలస్యం అయితే దిగుబడి తగ్గుతుందన్న భయం అన్నదాతలను పీడిస్తోంది. దీంతో సాగు ఖర్చు, పెట్టుబడులు తడిసి మోపెడవుతున్నాయి. ఎకరా పంట సాగుకు 30 నుంచి 40 వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో సాగుచేయాలంటేనే జంకే పరిస్థితి ఏర్పడుతోందని అన్నదాతలు వాపోయారు.

● ముమ్మరంగా వరి నాట్లు

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వేరుశనగ, వరి, మొక్కజొన్న ఇతర పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో ఈ సారి జిల్లాలో వరి పంటను ప్రధానంగా 70 శాతం మంది రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో డిసెంబరు రెండో వారం నుంచే వరినాట్లు ప్రారంభమైంది. మూడో వారం నుంచి వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. కొంత మంది రైతులు పంటలను ముందుగా సాగుచేస్తున్నారు. ఇలా సాగు చేస్తే గిట్టుబాటు ధర ఉంటుందని, వర్షాలు, వడగళ్ల వానల బారి నుంచి తప్పించుకోవచ్చని, కూలీల కొరత ఉండదని భావిస్తున్నారు. దీంతో బుక్కపట్నం చెరువుకట్ట కింద వరి సాగు మొదలు కావడంతో రైతులు బిజీబిజీగా ఉంటున్నారు.

కూలి భారం అధికం



గతంలో ఎకరా లో వరిపైరు నాటడానికి 15 నుంచి 18 మంది కూలీలు కావాల్సి వచ్చేంది. ప్రస్తుతం అదే ఎకరాలో వరి పైరు నాటడానికి 18 నుంచి 20 మంది కూలీల అవసరం ఏర్పడుతోంది. కొంత మంది మహిళా కూలీలు ఒక ఎకరాలో వరినాట్లు వేయడానికి రూ. ఏడు వేల ప్రకారం కూలి ఒప్పందం చేసుకుంటున్నారు. దీంతో రైతుపై ఆర్థిక భారం అధికంగా పడుతోంది.

- వెంకటాచలపతి, రైతు, కొత్తచెరువు

అనుసంధానం చేయాలి



ప్రస్తుతం రానురాను వ్యవసాయం భారం అవుతోంది. పల్లెలు, గ్రామాల్లోని కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. దీంతో కూలీల కొరత అధికంగా ఉంటోంది. దీంతో వ్యవసాయం చేసే రైతులు తగ్గిపోతున్నారు. ఉపాధి పనులు కొండ గుట్టల్లో చేయడం వల్ల ఎవరికీ లాభం లేదు. అదే సాగు నీటి కాలువల్లో పూడికతీత పనులకు, వ్యవసాయ పనులకు ఉపాధి కూలీలను ఉపయోగించడం వల్ల రైతుకు మేలు జరుగుతుంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉపాధి పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయాలి.

-రాజప్ప, రైతు, కొత్తచెరువు

వ్యవసాయ యంత్రాలు ఇవ్వాలి



కూలీల భారం రానురాను అధికం అవుతోంది. దీంతో వ్యవసాయానికి గడ్డుకాలం వస్తోంది. రానురాను వ్యవసాయం చేసే రైతుల సంఖ్య తగ్గిపోతోంది. దీంతో ధరలు కూడా అధికమవుతున్నాయి. ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలను, పరికరాలను సబ్సిడీతో అందించి.. వ్యవసాయ రంగానికి మళ్లీ జీవం పోయాలి.

-బండ్లపల్లి గోపాల్, రైతు, కొత్తచెరువు

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవం

ధర్మవరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్ఎల్వీ మార్కెట్ వీధిలో నాగులకట్ట వద్ద సుబ్రహ్మణ్యసామి షష్టి పూజ, రథోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర, నాగదేవతల రథోత్సవాన్ని వేలాది మంది భక్తుల నడుమ నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి తేరు వరకు భక్తులు రథాన్ని లాగారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీచేశారు. రథోత్సవంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



రథోత్సవంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్, చిలకం



నృత్యం చేస్తున్న చిన్నారులు

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి

వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు

కదిరి అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): చిరుధాన్యాల సాగు విస్తీర్ణంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు సూచించారు. ఆదివారం మండలంలోని కదిరి బత్తలపల్లిలో రైతు గుర్రప్ప సాగుచేసిన చీయా పంటను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అలాగే మొటుకుపల్లి వద్దసాగు చేసిన టమాటా పంటలను పరిశీలించారు. యజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. గాండ్లపెంట మండలంలోని కటారుపల్లిలో రెడ్స్ సంస్థ నిర్వహిస్తున్న ప్రాసె సింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిరుధాన్యాల సాగుపై రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చిరుధాన్యాలు సాగుతో రైతులకు లాభంతో పాటు, ప్రజలకు ఆరోగ్య కరమైన పంటలనూ సాగుచేసినట్లు ఉంటుం దన్నారు. ఆయన వెంట ఆర్డీఓ వీవీఎస్ శర్మ, వ్యవసాయి జిల్లా అధికారి సుబ్బారావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్, కదిరి డివిజన్ ఏడీఏ సత్యనారాయణ, ఏఓ శ్రీనివాసరెడ్డి, ఉద్యానశాఖ ప్రతాప్‌రెడ్డి, ఏపీసీడ్స్ మేనేజర్ వెంకట సుబ్బయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజా, సిబ్బంది ఉన్నారు.



చీయా పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ కమిషనర్ ఢిల్లీరావు

మలకవేములను ప్రత్యేక మండలంగా ఏర్పాటుచేయాలి

ముదిగుబ్బ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోకి మలకవేములను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మలకవేములక్రాస్ వద్ద రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం కాశిరెడ్డినాయ ఆశ్రమం వద్ద నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ముదిగుబ్బ మండలంలోని మల్లేపల్లి, తప్పేటవారిపల్లి, కొండగట్టుపల్లి, ఒడ్డుకిందపల్లితండా, మలకవేముల, సానేవారిపల్లి పంచాయతీలు... నల్లమాడ మండలంలోని యర్రవంకపల్లి చారుపల్లి, కొండకిందతండా పంచాయతీలు... కదిరి మండలంలోని పట్నం, కాలసముద్రం... తలుపుల మండలంలోని లక్కసముద్రం పంచాయతీలతో మలకవేముల మండలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మలకవేముల మండల సాధన కోసం అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటి కన్వీనర్‌గా భైరవప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చినగాని నరసింహ యాదవ్, ఉపకన్వీనర్లుగా కోటేశ్వరరెడ్డి, రవీంద్ర నాయుడు, గౌరవాధ్యక్షులుగా రఘునాథరెడ్డి, కొట్లాల శ్రీరాములు తదితరులను ఎంపిక చేసినట్లు ఆ పార్టీల నాయకులు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు



అబాకస్ పోటీల్లో ప్రతిభ

ధర్మవరం: స్థానిక ఆదిత్య పాఠశాలలో విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పరీక్షా పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు చేనే త ప్రముఖులు, టీడీపీ నాయకులు సం ధారాఘవ, పాఠశాల చైర్మన్ పూజారి కొం డన్న, కరస్పాండెంట్ జనార్దన్, జోనల్ మే నేజర్ శివాంజనేయులు బహుమతులు అందజేశారు.

← ప్రతిభచాటిన విద్యార్థులు

న్యూస్ బాక్స్

జనసేన పార్టీలోకి పలువురి చేరిక



జనసేన పార్టీలో చేరిన పట్టణవాసులు

ధర్మవరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ సరితాల ఆశా, జనసేన పార్టీ వార్డు ఇన్‌చార్జ్ సరితాల బాషా ఆధ్వర్యంలో 300 కుటుంబాల సభ్యులు ఆదివారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తొండమాల రవి, తోపుదుర్తి వెంకటరాముడు, సరితాల దస్తగిరి పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.పదివేలు విరాళం

కదిరి అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని మొటుకుపల్లిలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగులు, మానసిక వికలాంగుల పాఠశాలకు బూరుగుపల్లి పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు క్రిష్ణవేణి, హరిమోహన్ దంపతులు రూ.పదివేలు విరాళంగా ఇచ్చారు. ఆదివారం ఆ చెక్‌ను ఆర్డీటీ సెక్టార్ టీమ్ లీడర్ కేశవ మూర్తికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది మధుసూదన్, వరలక్ష్మీ, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

కదిరి అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): తొలి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెఓబన్న జీవిత చరిత్ర పుస్తకాన్ని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జీవిత చరిత్రను ప్రజలకు అర్థమయ్యేలా పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత బత్తుల గంగరాజు, ఖాద్రీ వడ్డెర సంఘం అధ్యక్షుడు డాబా గంగయ్య, నాయకులు సైదాపురం రమణ, సంపగి గోవర్ధన్, నరసింహులు, ప్రసాద్, త్రిలోక్, సీనియర్ పాత్రికేయుడు జయరామిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి

నల్లమాడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): స్థానిక టీడీపీ నాయకుడు గోపన్న అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించాడు. టీడీపీ నాయకులు ఆదివారం మృతుడి నివాసానికెళ్లి అతని మృత దేహానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్, బుట్టి నాగభూషణనాయుడు, మైలే రామచంద్ర, ఎస్ కేశవరెడ్డి, బయ్యారెడ్డి, జయరాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు



సమావేశమైన రిటైర్డ్ ఉద్యోగులు

కదిరి అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఎపీఎస్ ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. డిపోలో జరిగిన సమావేశంలో ఆ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, సలహాదారుడిగా హరిమోహన్, అధ్యక్ష, కార్యదర్శులుగా గోపాలక్రిష్ణ, బాషా, కోశాధికారిగా నరసింగరావు, సభ్యులుగా ఎన్వీ రమణ, అశ్వర్థమయ్య, రామచంద్ర, శ్రీనివాసులను ఎన్నుకున్నారు. పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల దహనక్రియలకు సంస్థ ఇచ్చే రూ.ఐదువేలతో పాటు తాను రూ.ఐదువేలు ఇస్తానన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ప్రధాన రహదారిపైనే మురుగునీరు

కొత్తచెరువు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): స్థానిక వేణుగోపాల్‌నగర్ కాలనీ ప్రధాన రహదారిపై మురుగునీరు నిల్వ ఉంటూ.. మడుగును తలపిస్తోంది. పై ప్రాంతం నుంచి మురుగునీరు డ్రైనేజీ కాలువ ద్వారా పారుతూ వేణుగోపాల్‌నగర్ కాలనీ చివరిలోని రోడ్డుపై నిలుస్తోందని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. ఇళ్ల మధ్య ప్రధాన రహదారిపై మురుగు నీరు నిలుస్తుండటంతో పలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మురుగునీరు దాటుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు అధికమై విషజ్వరాలు వ్యాపిస్తున్నాయన్నారు. దీనిపై పలుమార్లు పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేశామని, మురుగునీరు కాలువలు నిర్మించాలని కోరామని, అయినా వారు పట్టించుకోలేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీ కాలువలను నిర్మించాలని కోరుతున్నారు.



వేణుగోపాల్‌నగర్‌లో రోడ్డుపై నిల్వ ఉన్న మురుగునీరు

క్రైం న్యూస్..

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రామాంజనేయులు (ఫైల్)

బత్తలపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): బత్తలపల్లికు చెందిన కార్పెంటర్ రామాంజనేయులు (52) అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. ఆయన గత నెల 28న స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బైక్‌పై వెళ్తుండగా.. వెనుక నుంచి వచ్చిన మరో బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆయన్ను చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది. రామాంజనేయులుకు భార్య అలివేలమ్మ, ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ధర్మవరంరూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపల్లి క్రాస్ సమీపంలో ఆదివారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. ధర్మవరం పట్టణానికి చెందిన ఆదిమూర్తి, బడన్నపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి, కార్తికరెడ్డి మరూరు గ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. మరూరు నుంచి మూర్తి అనే వ్యక్తి ధర్మవరం వైపు బైక్‌లో బయలుదేరాడు. ఈ రెండు బైక్‌లు గొల్లపల్లి క్రాస్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. వారిని ధర్మవరం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఇద్దరికి గాయాలు..

గాండ్లపెంట, జనవరి5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మల్లమీదపల్లి రహదారిలోని పోరెడ్డివారిపల్లి చెరువు వద్ద శనివారం రాత్రి ట్రాక్టర్, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వేపలకుంట గ్రామానికి చెందిన గోవిందు, 8వ తరగతి చదువుతున్న మనోజ్ ద్విచక్రవాహనంలో గాండ్లపెంట నుంచి స్వగ్రామానికి బయలుదేరారు.

గుర్తుతెలియని ట్రాక్టర్ మల్లమీదపల్లి నుంచి గాండ్లపెంటకు వస్తూ.. పోరెడ్డివారిపల్లి చెరువు వారి బైక్‌ను ఢీకొంది. ప్రమాదంలో గోవిందుకు తీవ్ర గాయాలు కాగా, మనోజ్‌కు కాలువిరిగింది. ఇరువురిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు, గోవిందుకు ప్రథమచికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తీసుకెళ్లారు. దీనిపై తమకు ఎలాంటి సమాచారమూ లేదని స్థానిక పోలీసులు చెప్పారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కదిరి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 40 మంది రౌడీ షీటర్లకు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి, పట్టణ సీఐ నారాయణరెడ్డి ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా చట్ట వ్యతిరేకపనులకు పాల్పడితే వారిపై పీడీ యాక్టుతో పాటు నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అనుమానమున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసులకు డీఎస్పీ ఆదేశించారు.

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కేసులు

ధర్మవరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చాయని, హద్దులు దాటితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తప్పని హిజ్రాలను వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం హిజ్రాలను స్టేషన్‌కు పిలిపించి హెచ్చరించారు పట్టణ సమీపంలో భిక్షాటన చేస్తూ అభ్యకరంగా ప్రవరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. డబ్బు ఇవ్వకుంటే ఇష్టానుసారం.. అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, మరోసారి అలా ప్రవర్తిస్తే కేసు నమోలు చేస్తామని హెచ్చరించారు.

రన్నింగ్ పోటీల్లో ఉపాధ్యాయుడికి బంగారు పతకం



బంగారు పతకంతో ఉపాధ్యాయుడు హనుమంతు

బుక్కపట్నం, జనవరి5 (ఆంధ్రజ్యోతి): మాస్టార్ అథ్లెటిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలో నిర్వహించిన పరుగు పందెంలో పోటీల్లో పాముదుర్తి పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంతు బంగారు పతకం సాధించారు. 40 సంవత్సరాల పైబడిన వారికి నిర్వహించిన వంద మీటర్ల పరుగు పందెంలో ఉమ్మడి జిల్లాస్థాయిలో ఈ పతకం సాధించారు. అలాగే 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హనుమంతును ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

న్యూస్ బాక్స్

వినాయకుడి సేవలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ఈఓ

మడకశిరటౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా కాణిపాకంలో కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడిని ఆదివారం మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లి ఇరుముడి సమర్పించి అనంతరం తిరిగి వస్తున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే మురళీ మోహన్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వరసిద్ధి వినాయకుడిని నియోజకవర్గంలో అందరూ బాగుండాలని కోరుకొన్నట్లు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, నాగరాజుతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

స్కాలర్ షిప్ పరీక్షలకు 350 మంది హాజరు

మడకశిరటౌన్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): శ్రద్ధ ఇంట లెక్చువల్ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం స్కాలర్ షిప్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షకు నియోజకవర్గ వ్యాప్తంగా 350మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కాంతారావు తెలిపారు. పరీక్షల్లో 90శాతం మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులకు 100 శాతం స్కాలర్ షిప్‌తోపాటు వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఫిబ్రవరి 2న జరిగే స్కాలర్‌షిప్ పరీక్షలకు హాజరై అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అబాకస్ పోటీలకు ఎంపిక

పెనుకొండ రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి అబాకస్ పోటీలకు బ్రిలియన్స్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ నాగవేణి తెలిపారు. ధర్మవరంలోని ఆదిత్య స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన అబాకస్ పోటీల్లో జయతేజ, జాహ్నవిలు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వరస్వామి

అమరాపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): అమరాపురం మండలంలోని హేమావతి శ్రీహెంజేరు సిద్దేశ్వరస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈసందర్భంగా సిద్దేశ్వరస్వామి వారికి ఉదయకాలమే వివిధ అభిషేకాలు, కుంకుమార్చన, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, తైలాభిషేకం జరిపి ప్రత్యేక అలంకరణ చేసి వెండి కవచంతో అలంకరించారు. మహా మంగళహారతిని ఇచ్చి తీర్థప్రసాదం పంచిపెట్టారు. అదేవిధంగా స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీకాలభైరవేశ్వరస్వామి, శ్రీదొడ్డేశ్వరస్వామి, శ్రీమల్లేశ్వరస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివకుమార్, సిద్ధలింగేశ్వరలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్పస్వామి పడిపూజ

రొళ్ల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని బి.జి.హళ్లి అయ్యప్పస్వామి భక్తమండలి ఆధ్వర్యంలో వినాయక, సుబ్రహ్మణ్య, మణికంఠ స్వాములకు సోమవారం ప్రత్యేకంగా పడిపూజ నిర్వహిస్తామని మల్లినడుగు గురుస్వామి రాజప్ప స్వామి తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెనుకొండ టౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భార్యభర్తలు ద్విచక్రవాహనంలో వస్తూ ఆవును ఢీకొన్న ప్రమాదంలో భార్య మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పెనుకొండ మారుతినగర్‌కు చెందిన రామాంజినేయులు, ఆదిలక్ష్మి(50) రొద్దం మండలం నల్లూరు గ్రామానికివెళ్లి తిరిగి ద్విచక్రవాహనంలో వస్తుండగా ఎంపీ కార్యాలయం వద్ద ఒక్కసారిగా ఆవు అడ్డురావడంతో దాన్ని ఢీకొని కింద పడ్డారు. ప్రమాదంలో ఆదిలక్ష్మికి తలకు గాయాలు కావడంతో 108లో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ఇరువురు కుమారులున్నారు. పెనుకొండ పట్టణంలో ఎక్కడ చూసినా ఆవులు రోడ్లపై సంచరిస్తున్నాయి. మునిసిపల్ అధికారులు వీటిని కట్టడి చేసి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని కుటుంబ సభ్యులు అంటున్నారు.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి

కదిరి అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): చిరుధాన్యాల సాగు విస్తీర్ణంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు సూచించారు. ఆదివారం మండలంలోని కదిరి బత్తలపల్లిలో రైతు గుర్రప్ప సాగుచేసిన చీయా పంటను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అలాగే మొటుకుపల్లి వద్దసాగు చేసిన టమాటా పంటలను పరిశీలించారు. యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. గాండ్లపెంట మండలంలోని కటారు పల్లిలో రెడ్స్ సంస్థ నిర్వహిస్తున్న ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిరుధాన్యాల సాగుపై రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

ఉపాధ్యాయుడికి బంగారు పతకం

బుక్కపట్నం, జనవరి5 (ఆంధ్రజ్యోతి): మాస్టార్ అథ్లెటిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలో నిర్వహించిన పరుగు పందెంలో పోటీల్లో పాముదుర్తి పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంతు బంగారు పతకం సాధించారు. 40 సంవత్సరాల పైబడిన వారికి నిర్వహించిన వంద మీటర్ల పరుగు పందెంలో ఉమ్మడి జిల్లాస్థాయిలో ఈ పతకం సాధించారు. అలాగే 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించారు.

ముగ్గుల మనోహరం

- ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముగ్గుల పోటీలకు విశేష స్పందన
- సంస్కృతీసంప్రదాయాలకు అద్దంపట్టిన వైనం



ముగ్గుల పోటీలో పాల్గొన్నవారు





▲ బాలికల నృత్య ప్రదర్శన... ముగ్గు వేస్తున్న బాలికలు ▼



ముగ్గు వేస్తున్న ముస్లిం మహిళ ←

ఔత్సాహిక యువతి →



హిందూపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): హిందూపురంకు సంక్రాంతి పండగ ముందుగానే వచ్చినట్లు కనిపించింది. ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతూర్ ముత్యాలముగ్గు గార్డెనింగ్ పార్ట్నర్ క్రాఫ్ట్‌వారి పర్ఫెక్ట్, ఫ్యాషన్ పార్ట్నర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో ఎంజీఎం క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ బేవినహళ్లి ఆనంద్‌కుమార్ సహకారంతో ఆదివారం హిందూపురంలోని ఎంజీఎం క్రీడామైదానంలో ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ముగ్గులు వేయడానికి మహిళలు భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ ముగ్గుల పోటీలకు 468మహిళలు, యువతులు పాల్గొని ముగ్గులు వేశారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు అద్దంపట్టేలా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి హాజరైన మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి యేడాది ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ముగ్గుల పోటీ నిర్వహించడం అభినందనీయమన్నారు. సీఐలు ఆంజనేయులు, జనార్దన్ మాట్లాడుతూ ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడంవల్ల భవిష్యత్తు తరాలకు మన సంప్రదాయాలు తెలియజేసేలా ఉన్నాయన్నారు. మాజీ మునిసిపల్ చైర్మన్ అనీల్‌కుమార్, టీడీపీ నాయకులు నాగరాజు మాట్లాడుతూ మహిళలు ముగ్గులు వేయడంవల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని ముఖ్యంగా తెలుగువారి సంప్రదాయాలకు అద్దంపట్టేలా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అన్నదానం నిర్వహించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సలేషన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బృందం రమేష్, నాగభూషణం, ప్రసాద్, వెంకటేశ్, రవీంద్రరెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి రమేష్, సర్క్యులేషన్ ఏసీఓ లక్ష్మీనారాయణ, ఇలియాజ్, ఏబీఎన్ రిపోర్టర్ శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు సర్పంచ్ మంజునాథ్, బాచి, ఉమాశంకర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, హనుమంతరాయుడు, చక్కీరప్ప, బాబురెడ్డి, ప్రవీణ్, భార్గవ్, గోపాల్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్‌లో మాయాజాలం

- పుస్తకాల్లో లెక్కలకే పరిమితమైన మొక్కలు



చెర్లోపల్లి వద్ద వివరాలు లేకుండా ఖాళీగా దర్శనమిస్తున్న బోర్డు

రొళ్ల, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రొళ్ల మండలంలోని ఉపాధిహామీ పథకం పనులపై 18వ రౌండ్ సోషియల్ ఆడిట్ నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 2019-2024 మధ్యలో వైసీపీ నేతలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఇతర ఉపాధిహామీ సిబ్బంది నిధులు కొల్లగొట్టారు. కూటమి ప్రభుత్వం అయినా వీటికి అడ్డుకట్ట వేస్తుందనుకుంటే మళ్లీ అదే తరహాలో అక్రమాలకు దారి తెరుస్తున్నారు. పనికి వచ్చిన వారి మస్టర్ నమోదు చేయాల్సి ఉండగా మస్టర్‌లో వేరొకరిని నమోదు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. రొళ్ల మండలంలోని పది పంచాయతీల్లోనూ ఈ వ్యవహారం సాగుతోంది. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు ఇతర సిబ్బంది కుమ్మక్కై అప్పట్లో ప్రతి కూలీ నుంచి రూ.100 నుండి రూ.200 వసూలు చేశారు. దీంతో వారిని పట్టుకొని విధుల నుండి తొలగించారు. ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వంలోనయినా పేదలకు న్యాయం జరుగుతుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులకు శిక్ష పడాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పనులకు తూతూ మంత్రంగా సామాజిక తనిఖీలు నిర్వహించకూడదని, వలస కూలీలకు అవకాశం ఉండకూడదని మండల ప్రజలు కోరుతున్నారు. మండల వ్యాప్తంగా అవెన్యూ ప్లాంటేషన్ జరిగింది. ఉపాధి ప్రారంభం నుంచి మొక్కలు నాటుతున్నారేకానీ ఇంతవరకు ఆమొక్కలు ఎక్కడా కనిపించడంలేదు. దీనికి కారణం ఏమిటి అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమాచారబోర్డులను సైతం ఖాళీగా పెట్టారు.

రికవరీ చేస్తాం : ఏపీఓ ఓబుళప్ప

ఉపాధి హామీ పథకంలో నేమ్‌బోర్డు బిల్లు అయి ఉంటే ఆడిట్‌లో రికవరీ చేస్తాం. మొక్కలు లేకపోయినా ఆ మేరకు రికవరీ చేస్తాం.

భాస్కరుడికి పొగమంచు బెడద



పొగమంచులో బాలభానుడు

మడకశిరటౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):మడకశిర పట్టణంలో సూర్యుడికి కూడా పొగమంచు బెడద తప్పడంలేదు. ఉదయం 8 గంటలైనా మంచుదుప్పటిలో నుంచి భాస్కరుడు బయటకు రాకపోవడంతో పట్టణవాసులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మంచు కురుస్తుండటంతో చలితో వణికి పోతున్నారు. దీంతో ఇతర ప్రాంతాల నుండి వచ్చేవారు వాహనాల హెడ్‌లైట్ల వెలుతురులో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఏడాదిలోగా చాకర్లపల్లి బ్రిడ్జి పూర్తిచేస్తాం

- రైల్వేశాఖ సహాయమంత్రి సోమణ్ణ



బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సోమణ్ణ

సోమందేపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వచ్చే యేడాది జనవరిలోపు చాకర్లపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేసి స్వయంగా ప్రారంభిస్తానని కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి సోమణ్ణ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సోమందేపల్లి మండలం చాకర్లపల్లి వద్ద అర్థాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనులను ఎంపీ బీకే పార్థసారథితో కలిసి ఆయన పరిశీలించారు. ఉదయం ప్రత్యేక రైలుద్వారా చాకర్లపల్లికి చేరుకున్న మంత్రికి ఎంపీ పార్థసారథి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రైల్వే బ్రిడ్జి సమస్య గురించి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా స్పందించిన రైల్వే మంత్రి నెలరోజుల్లోపు రైల్వే స్టేషన్‌ను పునః ప్రారంభించి టికెట్ కౌంటర్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. అదేవిధంగా ఏడాదిలోగా బ్రిడ్జి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. బీకే పార్థసారథి మాట్లాడుతూ 2016లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. 2018-19లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులను కేటాయించకపోవడంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయినట్లు తెలిపారు. ఈ క్రమంలో రైల్వేశాఖ మంత్రి సోమణ్ణను కలిసి సమస్యను వివరించానన్నారు. ఆయన తన అభ్యర్థన మేరకు జిల్లా పర్యటనకు వచ్చారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక నాయకులు ఉప్పర సగర రాష్ట్ర కమిటీ డైరెక్టర్ బోర్‌వెల్ గోపాల్ తదితరులు చాకర్లపల్లి స్టేషన్‌కు సంబంధించిన సమస్యలపై వినతిపత్రాన్ని మంత్రికి అందించారు. ప్యాసింజర్‌ను స్టేషన్‌లో ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి నెలరోజుల్లోగా టికెట్ కౌంటర్ ప్రారంభించి రైలు ఆపేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

మంత్రికి అడుగడుగునా వినతులు



మంత్రిని సన్మానించి చిత్రపటం అందిస్తున్న డా.గోపీనాథ్

పెనుకొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : పెనుకొండలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి హాజరైన రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణను వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు కలిసి ఘనంగా సత్కరించి వినతిపత్రాలు అందించారు. పెనుకొండ పట్టణానికి చెందిన బీజేపీ సభ్యత్వ నమోదు బాధ్యుడు త్రిపుర రిసార్ట్ యజమాని డా.గోపీనాథ్ రైల్వే మంత్రిని కలిసి గజమాలతో సత్కరించారు. శాలువా కప్పి వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించి స్వామిప్రసాదం లడ్డూను అందించారు. అనంతరం వినతి పత్రాన్ని అందిస్తూ బసవ, కూర్ల ఎక్స్‌ప్రెస్‌ను పెనుకొండలో నిలుపుదల చేయాలని, నర్సాపురం ఎక్స్‌ప్రెస్‌ను బెంగళూరు వరకు పొడిగించాలని మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను బెంగళూరు వరకు పొడిగించాలని, హౌరా ఎక్స్‌ప్రెస్‌కు పెనుకొండలో స్టాపింగ్ ఇవ్వాలని, బెంగళూరు నుంచి హిందూపురం వరకు వచ్చే ప్యాసింజర్ రైలును ధర్మవరం అనంతపురం వరకు పొడిగించాలని కోరారు. రైల్వే స్టేషన్‌లో కనీస సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. అనంతరం మాదిగ దండోర నాయకులు మూర్తి, రామాంజినేయులు, పెద్దన్న, తదితరులు మంత్రికి పూలమాలలువేసి, అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. పలు రైళ్లకు పెనుకొండలో స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. బీజేపీ నాయకులు రామాంజినేయులు, రామక్రిష్ణ, రవి, హనుమంతుయాదవ్, అమృతయాదవ్, ముత్యాలమ్మ, బాలగోపాల్ తదితరులు మంత్రికి వినతిని అందిస్తూ పలు రైళ్లు పెనుకొండలో నిలిపేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



మంత్రికి అంబేద్కర్ చిత్రపటాన్ని అందిస్తున్న దండోరా నాయకులు

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు



మడకశిరలో స్వామివారికి అభిషేకం



హిందూపురం నేతాజీనగర్‌లో..



ప్రత్యేక అలంకరణలో పెనుకొండ సుబ్రహ్మణ్యుడు

మడకశిర పట్టణంలోని షిరిడీ సాయినాథుడి ఆలయంలో ఉన్న నాగదేవతలకు ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం, అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నీలకంఠాపురంలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూపురం పట్టణ పరిధిలోని నేతాజీనగర్ వద్ద నెలకొన్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు.

చిలమత్తూరు మండలంలోని చేనేపల్లిలో ఆదివారం సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు హాజరయ్యారు. స్థానిక టీడీపీ నాయకులు రంగారెడ్డి, బేకరీ గంగాధర్, తిప్పారెడ్డి, పాల్గొన్నారు. పరిగి గ్రామ పొలిమేరలో ఉన్న సుబ్రమణ్యేశ్వర స్వామి జాతరను ఆలయ ధర్మకర్తలు భార్గవి, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెనుకొండ పట్టణంలోని పసరవక్కరి బావి వద్దున వెలసిన సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి షష్ఠి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు శేషప్పస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.

-ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్

భగవద్గీతపై ప్రచారం

పరిగి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక ముద్దిరెడ్డిపల్లి కమిటీ సభ్యులు ఆదివారం త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం చేశారు. షష్ఠి పండగ సందర్భంగా పైడేటి గ్రామంలో భక్తాదులకు బుక్‌స్టాల్ ద్వారా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సుభద్ర, మమత, జ్యోతి, సరస్వతి, కళ పాల్గొన్నారు.